పత్రికాప్రకటన                                                            కాకినాడ, ఆగస్టు 29, 2018.

విద్యార్థులు అందరూ క్రీడా సంస్కృతి అలవర్చుకావాలని, చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా హితవు పలికారు.

బుధవారంనాడు జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా జెఎన్‌టియు వద్ద 300 మంది క్రీడాకారులు పాల్గొన్న ర్యాలీని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జెఎన్‌టియు నుండి జిల్లా క్రీడా మైదానం వరకు సాగింది. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు బలం, సామర్థ్యం చురుకుదనం అలవడతాయన్నారు. క్రీడలు ద్వారా దేహదారుఢ్యంతో పాటు బుద్ధి బలం పెరుగుతుందని తద్వారా విద్యలో రాణిస్తారని ఆయన చెప్పారు. జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా 10 మంది క్రీడాకారులకు జాతీయ క్రీడలలో పాల్గొని నందుకు (రిప్రజెంట్) చేసినందుకు సన్మానించి పతకాలు అందజేశారు. అనంతరం కోకో, వాలీబాల్, హాకీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసారు. జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా, వివిధ సంఘాల క్రీడా ప్రతినిధులు మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి జవహార్లు అర్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ రూరల్ ఎంఎల్ఏ పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్య, క్రీడలు వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తాయన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల్లో పాల్గొనాలని క్రీడల ద్వారా ఉన్నత పదవులు వస్తాయన్నారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత, ఉల్లాసం కలుగుతాయని, చదువుల వలన కలిగే ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. చిన్ననాటి నుండే పిల్లలకు క్రీడలు అలవర్చడం వలన వారిలో పోటీ తత్వం పెరగడమే కాకుండా, గెలుపు, ఓటముల పట్ల సమానంగా స్పందించే క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సిఇఒ ఎస్.మల్లిబాబు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కె.సత్తిబాబు, క్రీడాకారులు తదితరుల పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )